
ఏపి, తెలంగాణలో
సాక్షిశ్రీ తెలుగు దినపత్రిక
కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం, మండలాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
9848914357

# సాక్షిశ్రీ

ప్రజాగళం తెలుగు దినపత్రిక



సంపుటి: 01 సంచిక: 05 ఆదివారం 07-04-2024, ఎడిటర్: పెద్దబోయిన రవీందర్ యాదవ్, భూక్య సరోజ, పేజీలు: 7 వెల:రూ.2.50

# కాంగ్రెస్ జన జాతర సభ సక్సెస్

హైదరాబాద్, సాక్షి,శ్రీ న్యూస్:- దేశంలో గల అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్తోనే న్యాయం జరుగుతుందని ,అదే కాంగ్రెస్ పార్టీ అభిమాతమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. హైదరాబాదులోని తుక్కుగూడ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జన జాతర సభ వేదికగా న్యాయపత్రం పేరుతో కాంగ్రెస్ రూపొందించిన జాతీయస్థాయి మేనిఫెస్టోను రాహుల్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన పలు హామీలలో ఇప్పటికే కొన్ని అమలు అవుతున్నాయని ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేసాం మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం ప్రజల హృదయాలనుంచి పుట్టిందే మా గ్యారెంటీల పత్రం జాతీయ మేనిఫెస్టోలో ఐదు గ్యారంటీలు ఉన్నాయి యువతకు ఏడ ఏడాదికి రూ, లక్ష వచ్చేలా ఉపాధి కల్పిస్తాం విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతో పాటు నెలకు 8500 ఇస్తాం మహిళ న్యాయం ద్వారా మహిళలకు ఏటరు లక్ష ఇస్తాం వాటిని నేరుగా బ్యాంకుల్లోనే జమ చేస్తాం ఇది ఓ విప్లవాత్మక పథకం ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏడాదికి లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదు. గత సీఎం రెవెన్యూ ఇంటెలిజెంట్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు టాపింగ్ ఆధారాలు దొరకకుండా నదుల్లో పడేశారు బెదిరించి భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే కేంద్రంలో మోడీ చేస్తున్నారు. మోడీ వచ్చే ముందు ఈడి వస్తుంది. దేశంలోనే బిజెపి అతిపెద్ద వాషింగ్ మిషన్ లాగా మారింది. దేశంలో అవినీతిపరులంతా మోదీ ముందే నిలుచున్నారు .ఎన్నికల సమీపంలోనూ మోడీ మనుషులు ఉన్నారు. ఎలక్ట్రోలల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతుంది. నాకు ప్రజలకు ఉన్న సంబంధం రాజకీయాలకు అతీతం మనందరిదీ కుటుంబ సంబంధం తెలంగాణ ప్రజల సిపాయిల ఢిల్లీలో ఉంటా నా జీవితాంతం చిన్నపిల్లలు పిలిచిన తెలంగాణ వస్తా ప్రజల స్వప్నం




సహకారం చేసేందుకు రాష్ట్రాన్ని ఇచ్చాం ఈ కొత్త రాష్ట్రం దేశానికే మార్గం చూపాలి మేడ్ ఇన్ చైనా కంటే మిన్నగా మేడిన్ తెలంగాణ కావాలి అని రాహుల్ ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఐదు న్యాయ సూత్రాలు భారతీయుల ఆత్మగా అభివర్ణించారు.

6లో ...

## వివేక హత్యపై జగన్ ఎందుకు మౌనం: వైయస్ షర్మిల



కడప సాక్షి శ్రీ: వివేక హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీ సీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దధర్గాలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా

7లో ...


## ముగ్గురు మావోయిస్టులు మృతి

బీజాపూర్, సాక్షి శ్రీ న్యూస్:- తెలంగాణ చత్తీస్ గడ్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు జరిగాయి భద్రత బలగాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. 3 తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పూజారి కంకేర్ లోని కర్రీ గుట్ట అడవుల్లో ఈ కాల్పులు జరిగాయి. బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎన్కౌంటర్ పై సమాచారం అందజేశారు.



## 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు

సంగారెడ్డి, సాక్షి,శ్రీ న్యూస్:- 100 రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు ఈ మేరకు శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన బి ఆర్ ఎస్ రైతు దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నానని చెప్పారు ,కరెంటు లేదు నీళ్లు లేవు కన్నీళ్లే మిగిలాయి, పంట



నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేలు ఇవ్వాలి. చనిపోయిన అన్నదాతల కుటుంబాలకు రూ 20 లక్షలు ఇవ్వాలి రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి రైతుబంధు రూ 15 వేలు రైతు కూలీలకు రు 12 వేలు ఇవ్వాలి. వరి పండించిన రైతులకు 500 బోనస్ అందించాలి అని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి...

## - బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్.

## - రైతులకు మద్దతుగా ఇల్లందు పట్టణంలో రైతుదీక్ష...






**ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:-** బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కేసీఆర్ పిలుపు మేరకు రైతుల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా శనివారం ఇల్లందు పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిపి దీక్ష నిర్వహించారు. హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000, ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 వెంటనే చెల్లించి., మరియు కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేస్తున్నారని, పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, చనిపోయిన రైతులకు నష్ట పరిహారం తో పాటు, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. బిఅనంతరం బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ... బికాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు మరియు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను రైతులను వేధిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నీరు లేక ఎండిన పంటలకు నష్టపరిహారం క్వింటాలకు 500 రూపాయల బోనస్ తో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.. డిసెంబర్ 9 తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి రైతులను రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు ఏనాడు కూడా ఆగింది లేదని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కింద 15000 రైతు కూలీలకు 12,000 కౌలు రైతులకు 15000 ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ.దేవి లాల్ నాయక్. టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్.బయ్యారం మండల అధ్యక్షుడు.తాత గణేష్. గార్ల మండల అధ్యక్షుడు.గంగావత లక్ష్మణ్ నాయక్.ప్రధాన కార్యదర్శి పొనుగంటి రాధాకృష్ణ.కామేపల్లి మండల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్.ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం.11 వార్డ్ కౌన్సిలర్ జెకె. శ్రీను. 2 వార్డ్ కౌన్సిలర్. కటకం పద్మావతి.5 వార్డ్ కౌన్సిలర్ వీణ వాసు. 6వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద,7 వార్డు కౌన్సిలర్ సామల మాధవి.12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత.14వార్డు కౌన్సిలర్ సంద బిందు.15 వార్డ్ కౌన్సిలర్ చీమల సుజాత.18 వ వార్డు కౌన్సిలర్.పాబోలు స్వాతి కిరణ్.24వార్డు కౌన్సిలర్ వాంగుడోత్ తార, టౌన్ కమిటీ ఎర్రబెల్లి కృష్ణయ్య. పివి కృష్ణారావు.లాల్ సింగ్.జబ్బార్.అబ్దుల్ నబీ.వసంత్ రావు.గిన్నారపు రాజేష్.సాతాల హరికృష్ణ. రాచపల్లి శ్రీను. సనా రాజేష్,సర్దార్. పాలడుగు రాజశేఖర్.రామ్ లాల్ పాసి.ఈదుల ముత్తయ్య.తుంగపల్లి మహేష్. రవికాంత్. చాంద్ పాషా.నీలం రాజశేఖర్.సదరం మహేష్.శ్రీకాంత్. బి ఎస్ ఆర్.ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం. ఇల్లందు పట్టణ మహిళా కమిటీ గంద్రాతి చంద్రావతి. నారాయణమ్మ. పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ. టేకులపల్లిబి మండల నాయకులు. కిషన్ నాయక్. చీమల సత్యనారాయణ. బానోత్ పూల్ సింగ్. తేజావత్ రవి నాయక్. కుమ్మరి కిరణ్. రాజు వస్త్రం. కామేపల్లి మండల నాయకులు కన్నమాల రాంబాబు.ఆదూరి ప్రసాద్. కొనకాంచి శంకర్. మంచాల వెంకన్న.కల్తీ పాపారావు.కల్తీ రాంప్రసాద్.ముప్పాలా రాము.గండమల రమేష్.ఎన్నామల కృష్ణ.బుయ్యాని వినయ్ చందు.బిఆర్ఎస్ సోషల్ మీడియా కామేపల్లి, గార్ల మండల నాయకులు.గాజుల గణేష్. మీగడ శ్రీనివాస్. తంగిశెట్టి ప్రభాకర్. రాంబాబు. ఉమామహేష్ గౌడ్. బాలు. ఇల్లందు మండల నాయకులు. లక్ష్మీ నరసయ్య. కుమార్. రాందాస్. బయ్యారం మండల నాయకులు. ఏనుగుల ఐలయ్య. బానోత్ శీను. కె వెంకన్న. రైతులు. పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు ఆర్యవైశ్య సంఘం ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

## - మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు | - పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ

**ఇల్లందు అర్బన్, సాక్షి శ్రీ న్యూస్:-** ఆర్యవైశ్య సంఘం ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులుగా అర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ ఇరువురి ప్రమాణ స్వీకారం నేడు జరగనుంది. ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి. ఇటీవలే ఆ సంఘం ఎన్నికలు హెూరాహెూరిగా జరిగాయి. ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా జరగడంతో విజయం ఎవరు వైపు ఉంటుందో సభ్యుల్లో ఆందోళన నెలకొంది. రసవత్తరంగా జరిగిన ఎన్నికల్లో ప్రొద్దుటూరు నాగేశ్వరరావు తన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షుడిగా విజయం సాధించిన ప్రొద్దుటూరు నాగేశ్వరావు మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల సంక్షేమం దిశగా





అడుగులు వేస్తూ పని చేస్తానన్నారు. సంఘంలో ఉన్న సభ్యులందరి సహాయ సహకారాలతో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలను తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. తన వెన్నంటి ఉండి తన విజయానికి కృషిచేసిన ఆర్యవైశ్యులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. నూతన ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేపట్టనున్నట్లు తెలిపారు. నాతోపాటు పట్టణాధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైన అర్వపల్లి రాధాకృష్ణ సైతం ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ విభాగాలలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్నారని చెప్పారు.

# ప్రతి పౌరుడికి ఓటు వజ్రాయుధం

**ఇల్లందు అర్బన్, సాక్షి శ్రీ న్యూస్:-** మండల మహిళా సమాఖ్య ఐకెపి సర్ఫ్ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు మరియు ఉద్యోగులు గ్రామ సంఘ సహాయకులు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిడిపిఓ, ఐసిడిఎస్ టీచర్స్ వారి ఆధ్వర్యంలో మహిళలతో రంగోలి కార్యక్రమము మెహందీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని సూచించారు. "బలమైన ప్రజాస్వామ్యం కొరకు ఎన్నికల అక్షరాస్యత ప్రతి పౌరుడు కలిగి ఉండాలని" "మార్పు కోరుకుంటే సరిపోదు నువ్వు వెళ్లి ఓటు వేసిఆ మార్పును చూడాలి" "ఓటు అనేది ప్రతి పౌరుడు హక్కు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రతినిధులను ఎన్నుకునే వజ్రాయుధం దీనిని డబ్బుకు మద్యానికి ఎలాంటి ప్రలోభాలకు లొంగి ఓటు వేయరాదని ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న, ఏ సి డి పి ఓ విజయ కుమారి రత్నకుమారి, టీచర్స్ కరుణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉకే నాగమణి, కార్యదర్శివడ్డే సౌజన్య కోశాధికారి సద్గుణ, ఐకెపి ఉద్యోగులు స్వర్ణలత, సంపత్ అకౌంటెంట్ నంద కుమారి సీఈవో ప్రగతి గ్రామ సంఘ సహాయకులు, లతా, సునీత, రజిత తదితరులు పాల్గొన్నారు.








# తుది శ్వాస వరకు ప్రజల సేవకే అంకితం - పోరాటయోధుడు యాదన్న - స్మారక భవన్ ప్రారంభంలో వక్తలు




**కారేపల్లి సాక్షి శ్రీ న్యూస్:-** జన్మించినప్పటి నుంచి పట్టిన ఎర్ర జెండా ఇడవకుండాతుది శ్వాస వరకు ప్రజల సేవకి జీవితాన్ని అంకితం చేసిన యాదన్న నేడు అమరుడై ప్రజల గుండెలలో నిడిచాడని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు.ఈ మేరకు శనివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయం కు అమరుడు గండి యాదన్న భవన్ గా నామకరణ చేసి మండల కేంద్రంలో ఆఫీస్ నిర్మాణాన్ని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేకమందికి అండదండగా ఉన్నారని అన్నారు. సేవలకు గుర్తింపుగా ఆఫీస్ నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ప్రజ సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్ కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాలు కు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రజల తరపున నిజాయితీగా పోరాడేందుకు ఇవాళ కమ్యూనిస్టుల అవసరమని ఇలాంటి కమ్యూనిస్టులకు ఒక కేంద్రం కూడా అవసరమని ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అణువుగా మారాలని.ఈ బిల్లింగ్ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ యాదన్నస్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పని చేశాడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరపున పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ, ఆవుల వెంకటేశ్వర్లు,ఆవుల అశోక్ నాయని,రాజు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, శివలింగం,జాటోత్ కృష్ణ, గుమ్మడి సం దీప్,రాకేష్, వడ్డే వెంకటేశ్వర్లు, గుగులోత్ తేజ నాయక్,సత్తిరెడ్డి,వీరన్న, గుమ్మడి సరోజిని, నాగేశ్వరరావు,యాకోబు షావలి,యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## స్థల దాత బాలు నాయక్ కు న్యూ డెమోక్రసీ నేతలు అభినందనలు

**కారేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:-** మండల కేంద్రంలోని కారేపల్లి బంకు సమీపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమరుడు కామ్రేడ్ యాదన్న స్మారక భవనం నిర్మాణానికి స్థలం విరాళంగా ఇచ్చిన భానోత్ బాలు నాయక్ ను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అభినందించారు.సొంత వాళ్లకే గుంట భూమి ఇవ్వని రోజులలో తన స్నేహితుడి జ్ఞాపకం కోసం స్మారక భవనం నిర్మాణానికి సుమారు 20 లక్షలు విలువ చేసే గుంటనర భూమి విరాళంగా ఇవ్వడంపై ఆ పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. పార్టీలకు అతీతంగా బాలు నాయకును కొందరు నేతలు కొనిఅభినందించారు. ఈ సందర్భంగా బాలు మీడియాతో మాట్లాడుతూ యాదన్న కోసం నేను చేసినది కొంచమేనని. యాదన్న నిరంతరం తన జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారని. నిరుపేదల కోసం కలిసి ఎన్నో పోరాటాలు చేసామని యాదన్న జ్ఞాపకంగా స్మారక భవన నిర్మాణానికి స్థలం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



# నూతన వధూవరులకు ఆశీర్వాదం

## - పాల్గొన్న దూదిమెట్ల మోహన్ రావు యాదవ్





**బయ్యారం, సాక్షి శ్రీ న్యూస్:-** బయ్యారం మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ కొత్త తండాలో మాలోత్ వాచ్చ నీలమ్మ పెద్ద కుమారుడు బావ్ సింగ్ రమ్య ల రిసెప్షన్ వేడుకలో కాంగ్రెస్ పార్టీ రామచంద్రాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు యాదవ్,తొట్టి అశోక్ యాదవ్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,బంధువులు, తదితరులు పాల్గొన్నారు..

# టి ఎస్ టి టి ఎఫ్ నేత ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను స్వాగతించిన రవీందర్ నాయక్

**బయ్యారం, సాక్షి శ్రీ న్యూస్:-** గిరిజన ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం టి ఎస్ టి టి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ వృత్తిని కొంతకాలం పక్కకు పెట్టి నిరంతరం కృషి చేశారు. సుదీర్ఘకాలం తర్వాత పాఠశాలలో విధులకు హాజరైన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను టీఎస్ టిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.




# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్. మధుకర్ రెడ్డి.



**బయ్యారం, సాక్షి శ్రీ న్యూస్:-** బయ్యారం మండల సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి,నర్సయ్య దంపతులు నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.అదే విధంగా ఉప్పలపాడు తండాకు పానుగోతు కబీర్ కుమార్తె వివాహ రెసెప్షన్ కు హాజరు అయినా బయ్యారం పిఏసియస్ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,ఏనుగుల రాకేష్,పానగోతు వెంకన్న, సొసైటీ కార్యవర్గ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి భీమా చెక్కు అందజేత...

**కామేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:-** కామేపల్లి పిఏసిఎస్ పరిధిలో ని రైతు తాళ్లగూడెం గ్రామానికి చెందిన చిప్పల పల్లి ముత్తయ్య మృతి చెందారు. సొసైటీ ఇన్సూరెన్స్ పథకం కింద మంజూరు అయిన రూ. 50 వేల చెక్కును అతని సతీమణి సుధ కి కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీవాని అందజేశారు సంఘ అభివృద్ధి కి రైతులు సకరించాలి రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో సి ఈ ఓ నాగయ్య సూపరువేజర్ ఫణికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ పాఠశాల స్థలం సరిహద్దులను పరిశీలించిన సీఈవో వినోద్



కారేపల్లి సాక్షి శ్రీ న్యూస్:- మండల కేంద్రమైన కారేపల్లి లో గల జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించి స్థలం సరిహద్దులను శనివారం ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో వినోద్ పరిశీలించారు. మన ఊరు మనబడి పథకం కింద సుమారు 20 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయి అయితే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టే క్రమంలో సరిహద్దుల వివాదం తెరపైకి వచ్చింది.ఈ క్రమంలో పాఠశాలకు సంబంధించి గతంలో సర్వేలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ఏర్పాటు జరిగేలా పరిశీలించాలని.ఎంపీడీవో ఎమ్మార్వో లకు కు సూచించారు వాస్తవానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల స్థలంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో పాటు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారాయి. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించి పాఠశాల సరిహద్దులు వివాదం ఓ కొలిక్కి రానున్నది. సీఈవో వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి యక లక్ష్మి, పాల్గొన్నారు.

# జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలి: రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి



మొదటి పేజీ తరువాయి: ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో్ల బిజెపిని తుక్కుతుక్కుగా ఎలా ఓడించామో కేంద్రంలో బిజెపిని అలాగే ఓడించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు . హైదరాబాద్ తుక్కుగూడ లో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన మాట్లాడారు.కార్యకర్తలు సైనికుల పోరాడాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ కూటమిని గెలిపించాలని ,జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎకరాలన్నారు. కెసిఆర్ 10 ఏళు రాష్ట్రాన్ని దోచుకున్నారు 10 ఏళ్లలో వందేళ్ల విధ్వాసం సృష్టించారు. ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటా అని కేసీఆర్ అనుకుంటున్నారు అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు రేవంత్ రెడ్డి ని ఎలా పడితే అలా మాట్లాడితే కెసిఆర్ ను జైల్లో పెడతామని ఆయనకు చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్ రూమ్ లు ఇల్లు కట్టిస్తామని. ఆయన కాలు విరిగింది కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం, ఢిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే 14 మంది ఎంపీలను గెలిపించండి అని పిలుపునిచ్చారు.

# మూడో సారి ప్రధాని మోడీ ని గెలిపిచాలి




కామేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:- భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటికీ 44 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన అనేకమంది నాయకులకు కార్యకర్తలకు , బిజెపి నేత శ్రీను యాదవ్ నివాళులర్పించారు. అతని ఇంటి పైన ఈ చారిత్రాత్మక దినాన సూర్యోదయ సమయంలో బిజెపి జండా ఎగురవేశారు భారత్ మాతాకీ జై .జై నినాదాలు చేశారు. నరేంద్ర మోడీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో మద్దులపల్లి పోలింగ్ సెంట్రల్ లో (పోలింగ్ బూత్ 231.232 శక్తి కేంద్రాలలో) టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అతని ఇంటి దగ్గర నుంచి కార్యకర్తలు టిఫిన్ బాక్స్ తీసుకొని వచ్చి ఒక చోట బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సైదులు నాగేశ్వరరావు శ్రీను వీరబాబు కళ్యాణ్ శ్రీనాథ్ నాగ నరసింహారావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# మండల ఫెర్టిలైజర్స్ ,ఫెస్టిసైడ్స్, డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం నేడు

ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:- ఇల్లందు మండల ఫెర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు నాగేశ్వరరావు నియమితులయ్యారు. మేరకు ఆదివారం ఉదయం 10.30 గంటలకు స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఇల్లందు మండల ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదేవిధంగా సాయంత్రం 6.30 గంటలకు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం కూడా చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారం కు ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్స్ ఆర్యవైశ్యులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.



## వివేక హత్యపై జగన్ ఎందుకు మౌనం: వైయస్ షర్మిల

మొదటి పేజీ తరువాయి: ఆమె మాట్లాడుతూ వివేక కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ నిందితుడిగా తేల్చిందన్నారు .బాబాయ్ హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనంగా వహిస్తున్నారు చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్ ఒకటైన నెరవేర్చారా? ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు.



# జన జాతర సభకు కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు వైరా శాసనసభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్ కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు సింగరేణి మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. కారేపల్లి మండల నాయకులు మేదరి టోనీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ ,యువ నాయకుడు ధారావత్ వినోద్ కుమార్, సట్టు వీరభద్రం, తాజుద్దీన్ , గుంపిడి నాగేశ్వరరావు, పాటి నరసయ్య, మాన్సింగ్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, తరలి వెళ్లారు.

# తుక్కుగూడ సభకు తరలి వెళ్లిన ఇల్లందు

ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:- హైదరాబాద్ తుక్కుగూడ బహిరంగ సభకు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ , మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్ పింగళి నరేష్ లతోపాటు పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు సభకు వెళ్లారు.



